జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ మంగళవారం 16 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 133 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం జ్యేష్ఠ మాసం ఉత్తరాయణం గ్రీష్మ ఋతువు సూర్యోదయం సూర్యాస్తమయం 5.26 6.30 శుద్ధ పాడ్యమి ఉ. 6.42 వరకు తదుపరి విదియ తె.4.19 వరకు తదుపరి తదియ యోగం నక్షత్రం ఆరుద్ర రా. 7.27 వరకు తదుపరి పునర్వసు కరణం గండ ఉ. 7.31 వరకు తదుపరి వృద్ధి తె.4.31 వరకు తదుపరి ధృవం బవ ఉ. 6.42 వరకు తదుపరి భాలవ సా. 5.31 వరకు తదుపరి కౌలవ తె.4.19 వరకు తదుపరి తైతుల

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

- ఉమ్మడి జిల్లాలో ఆపసోపాలు పడుతోన్న కర్షకులు
- పలు చోట్ల సాంకేతిక ఇబ్బందులతో అనేక పాట్లు
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడుతోన్న రైతులు
- కేసీఆర్ హయాంలో సాఫీగా యూరియా పంపిణీ
- వానాకాలం సాగు ప్రారంభంతోనే కష్టాలు షురూ

# యూరియా యాప్ రద్దుకై రైతుపోరాటం




నిజామాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంపై కర్షకులు కన్నెర్ర చేస్తున్నారు. పంటల సాగుకు పడరాని పాట్లు ఎదురవుతుండటంపై ఆగ్రహిస్తున్నారు. రేవంత్ రెడ్డి పాలనలో రైతులకు కనీసం యూరియా సరఫరా సరిగా జరగడం లేదని మండిపడుతున్నారు. యూరియా కొనుగోలు చేసేందుకు యాప్ లో బుకింగ్ చేసుకునే ఏర్పాటు చేయడంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. గ్రామాల్లో రైతుల్లో అనేకులు నిరక్షరాస్యులే ఉన్నారు. నిజామాబాద్, కామారెడ్డి వంటి జిల్లాల్లో మొబైల్ ఫోన్ వాడకం తెలిసిన రైతులు లేరు. స్మార్ట్ ఫోన్లు చేతిలో ఉన్నప్పటికీ యూరియా బుక్ చేసుకునేంత పరిస్థితి కనిపించడం లేదు. ఇతరులపై ఆధారపడితే తప్పా యూరియా బుకింగ్ జరగడం లేదు. బుకింగ్ కోసం ఓటీపీ నమోదులో అనేక అవస్థలు తప్పడం లేదు. అవసరానికి యూరియా యాప్ ఓపెన్ చేస్తే అందులో నిల్వలకు సంబంధించిన సమాచారం తెలియడం లేదు. ఒక వేళ స్టాక్ ఉంటే నిమిషాల్లోనే గాయబ్ అవుతోంది. వేగంగా బుకింగ్ చేసుకుని యూరియాను ఇంటికి తెచ్చుకునే పరిస్థితి సామాన్య రైతులకు దక్కడం లేదు. ఓ వైపు కొరత లేదని వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటనలు జారీ చేస్తున్నారు. స్వయంగా కలెక్టర్లు సైతం ఇదే విషయాన్ని చెబుతున్నారు. కానీ అనేక చోట్ల యూరియా కోసం రైతులు రోడ్డు ఎక్కి ఆందోళనలు చేస్తుంటే సమాధానం ఇవ్వడం లేదు. నిజామాబాద్ జిల్లాలో 2026–27 వానాకాలం సీజన్‌కు యూరియా 80,857 మెట్రిక్ టన్నులు అవసరం అవుతుందని వ్యవసాయ శాఖ గుర్తించింది. డీఏపీ 14,591 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 13,201 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ 45,122 మెట్రిక్ టన్నులు మేర వినియోగం కానుంది. కామారెడ్డి జిల్లాలో ఈ వానాకాలానికి 50,079 మెట్రిక్ టన్నులు యూరియా, డీఏపీ 11,318 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ 9419 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 26,468 మెట్రిక్ టన్నులు అవసరం కానుంది. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రతి పంట కాలంలో రైతులకు అవస్థలు తప్పడం లేదు. సాగు ప్రారంభంలోనే యూరియా చేతికి అందకపోవడంతో షురూ అవుతోన్న ఇబ్బందులు... పంట విక్రయం వరకు వెంటాడుతున్నాయి. అవసరానికి యూరియా చేతికి అందకపోవడంతో పంట ఉత్పత్తిపై ప్రభావం పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం, పది రోజులు తండ్లాడితే తప్పా చేతికి యూరియా సంచులు రావడం లేదని ఆందోళన చెందుతున్నారు. భూ విస్తీర్ణాన్ని అనుసరించి విడతల వారీగా యూరియా పంపిణీ ప్రక్రియ చేపట్టడం మూలంగా దుకాణాల చుట్టూ తిరగడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సమీపంలోని దుకాణాలు కాకుండా యూరియా నిల్వలు కలిగిన ఇతర గ్రామాల్లోకి పరుగులు తీయాల్సిన దుస్థితి ఏర్పడింది. గతంలో ఎన్నడూ లేని విధంగా యూరియా కోసం రైతులు తీవ్రమైన గోస పడుతున్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి పరిపాలనలో రైతుకు దినదిన గండం అన్నట్లుగా వ్యవసాయం మారింది. ప్రజాపాలనలో రైతులంతా భరోసా లేక ఆగమాగం అవుతున్నారు. పంటల సాగు కష్టం కావడంతో అల్లాడి పోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కంటి మీద కునుకు లేకుండా పోయింది. కేసీఆర్ పాలనలో యూరియాకు యాప్ వంటి విధానాలే కనిపించలేదు. దుకాణాల చెంతకు రైతు వెళ్లకుండానే పొలాల గట్లపైకి సంచులు వచ్చేవి.

## రాజంపేటలో థండర్ స్ట్రైకర్స్ జైత్రయాత్ర



- మొదటి సీజన్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన థండర్ స్ట్రైకర్స్
- హోరాహోరీ పోరులో ప్రత్యర్థులపై ఆధిపత్యం --
- కెప్టెన్ బజార్ సతీష్ సారథ్యంలో జట్టు విజయగాథ

రాజంపేట మండల కేంద్రంలో నిర్వహించిన మొదటి సీజన్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడాభిమానులను ఉర్రూతలూగించగా, థండర్ స్ట్రైకర్స్ జట్టు అద్భుత ప్రతిభతో విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. టోర్నమెంట్ ప్రారంభం నుంచి ఫైనల్ వరకు ప్రతి మ్యాచ్‌లో సమిష్టి కృషి, క్రమశిక్షణ, అద్భుత ఆటతీరును ప్రదర్శించిన థండర్ స్ట్రైకర్స్ జట్టు ప్రత్యర్థులపై పూర్తి ఆధిపత్యం చెలాయించి మొదటి స్థానాన్ని దక్కించుకుంది. జట్టు కెప్టెన్ బజార్ సతీష్ సమర్థ నాయకత్వంలో ఆటగాళ్లు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో సమన్వయంతో ఆడి ప్రతి మ్యాచ్‌లో విజయాలను నమోదు చేస్తూ ఫైనల్‌లోనూ తమ సత్తా చాటారు. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన పోరులో ఒత్తిడిని జయించి విజేతగా నిలవడం జట్టు ఆత్మవిశ్వాసానికి నిదర్శనమైంది.



## పల్స్ పోలియో కార్యక్రమం -28 జూన్ 2026, నేషనల్ డీవార్మింగ్ డే

13 జూలై 2026 మరియు స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌పై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి మహాప్రభో..!

- తలదాచుకునేందుకు నీడ లేదు.. ఆ వృద్ధ దంపతుల గోడు వినేది ఎవరు?
- ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. ప్లాస్టిక్ తాటిపత్రి కిందే జీవితం
- ప్రభుత్వాన్ని, దాతలను వేడుకుంటున్న ఎర్రపహాడ్ వృద్ధ దంపతులు



# క్యాసం పల్లి తండాలో ఘనంగా "అమ్మ మాట -- అంగన్వాడీ బాట" కార్యక్రమం

## చిన్నారుల బంగారు భవిష్యత్తుకు అంగన్వాడీలే పునాది --

## సర్పంచ్ భూక్య శ్రీనివాస్

## తల్లిదండ్రుల్లో అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యం



**కామారెడ్డి రూరల్ జూన్ 15 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం, క్యాసం పల్లి తండా: గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "అమ్మ మాట -- అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్య, గర్భిణీలు, బాలింతల సంక్షేమం, తల్లిదండ్రుల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల అత్యంత ముఖ్యమని అన్నారు. పిల్లల జీవితానికి తొలి పాఠశాల కుటుంబమే అయినప్పటికీ, వారి సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య పరీక్షలు, టీకాలు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు కేవలం పోషకాహారం మాత్రమే కాకుండా, ఆటల ద్వారా విద్య, మానసిక వికాసం, పరిశుభ్రత అలవాట్లు, సామాజిక విలువలు కూడా నేర్పిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి తల్లి తన బిడ్డను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని, పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సుకన్య తల్లులకు చిన్నారుల పోషకాహారం, సమతుల ఆహారం ప్రాముఖ్యత, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాలింతల ఆరోగ్య సంరక్షణ, చిన్నారులకు సమయానికి టీకాలు వేయించడం, వ్యక్తిగత పరిశుభ్రత, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే సేవలపై విస్తృతంగా వివరించారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు ప్రభుత్వం చేపడుతున్న "అమ్మ మాట -- అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని అభినందిస్తూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు చిన్నారుల ఆరోగ్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, గ్రామ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్ సుకన్య, ఆయా, విద్యార్థుల తల్లులు, చిన్నారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, అంగన్వాడీ సేవల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి కుటుంబం అంగన్వాడీ కేంద్రాలతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి మహాప్రభో..!

## తలదాచుకునేందుకు నీడ లేదు.. ఆ వృద్ధ దంపతుల గోడు వినేది ఎవరు?

## ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. ప్లాస్టిక్ తాటిపత్రి కిందే జీవితం

## ప్రభుత్వాన్ని, దాతలను వేడుకుంటున్న ఎర్రపహాడ్ వృద్ధ దంపతులు

**కామారెడ్డి రూరల్ జూన్ 15 ప్రజాజ్యోతి** మన సమాజంలో ఒకవైపు కోట్ల రూపాయల భవనాలు నిర్మితమవుతుంటే.. మరోవైపు తలదాచుకునేందుకు కనీసం ఒక గది కూడా లేక నిత్యం ప్రకృతితో పోరాడుతూ జీవిస్తున్న నిరుపేదలు ఇంకా ఉన్నారనే చేదు వాస్తవానికి కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన ఇరుమ లక్ష్మి--రాజయ్య వృద్ధ దంపతుల జీవితం సాక్ష్యంగా నిలుస్తోంది. వారి దీనస్థితిని చూసిన ప్రతి ఒక్కరి హృదయం చలించక మానదు. జీవితమంతా కష్టపడి పనిచేసిన ఈ వృద్ధ దంపతులు ఇప్పుడు వృద్ధాప్యంలో కనీసం తలదాచుకునే నీడ కూడా లేక నరకయాతన అనుభవిస్తున్నారు.వారు నివసిస్తున్నది ఇల్లు కాదు... మూడు కర్రలు పాతి వాటిపై ప్లాస్టిక్ తాటిపత్రి కప్పి వేసుకున్న ఒక చిన్న గూడు మాత్రమే. గాలి బలంగా వీచినా అది ఎగిరిపోతుంది. వర్షం కురిస్తే నీరు మొత్తం లోపలికి చేరుతుంది. ఎండలు మండితే భరించలేని వేడి. రాత్రివేళ చలి వణికిస్తుంది. ప్రతి రోజు భయంతోనే గడుస్తోంది. ఎప్పుడు ఆ ప్లాస్టిక్ కప్పు ఎగిరిపోతుందో, ఎప్పుడు వర్షంలో తడవాల్సి వస్తుందో తెలియని పరిస్థితుల్లోనే జీవనం సాగిస్తున్నారు.

ఒకవైపు తీవ్ర పేదరికం... మరోవైపు వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలు... ఇవన్నీ కలిసి వారి జీవితాన్ని మరింత దుర్భరంగా మార్చేశాయి. గతంలో కూలి పనులు చేసి కుటుంబాన్ని పోషించిన ఈ దంపతులు ఇప్పుడు వయస్సు పైబడటంతో శారీరకంగా బలహీనపడి ఏ పని చేయలేని స్థితికి చేరుకున్నారు. కూలి పనులకు వెళ్లే శక్తి లేదు. సంపాదించే అవకాశం లేదు. చేతిలో చిల్లిగవ్వ లేదు.అయితే జీవించాలంటే ఏదో ఒకటి చేయాల్సిందేనన్న ఆలోచనతో గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణను ప్రతిరోజూ శుభ్రం చేస్తున్నారు. ఉదయం లేవగానే బడికి వెళ్లి ఆవరణను ఊడ్చడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వారి నిత్యకృత్యంగా మారింది. అందుకు ప్రతిఫలంగా అక్కడ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనమే వారికి ఆకలి తీర్చే ఆధారం. అదే వారికి రెండు పూటల భోజనానికి ఆసరాగా నిలుస్తోంది.ఇంతటి కష్టాల్లోనూ ఈ వృద్ధ దంపతులు తమ మనవరాలిని కూడా చూసుకుంటున్నారు. చిన్నారి భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ తర్వాత ఆమె పరిస్థితి ఏమవుతుందో తెలియక మానసికంగా కుంగిపోతున్నారు. అయినా తమ కష్టాలను పక్కనపెట్టి మనవరాలిని చదివించాలని ఆశపడుతున్నారు.సొంతంగా ఒక చిన్న ఇల్లు కట్టుకునే స్థోమత వారికి ఏమాత్రం లేదు. రూపాయి తీసి రూపాయి పెట్టే పరిస్థితి కూడా లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే తమకు చివరి ఆశగా కనిపిస్తున్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమకు ఒక ఇల్లు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.

"మాకు విలాసవంతమైన ఇల్లు అవసరం లేదు. వర్షం పడితే తడవకుండా, ఎండలు వస్తే ఎండ తగలకుండా, చలికాలంలో చలి తగలకుండా తలదాచుకునేందుకు ఒక చిన్న గది ఉంటే చాలు. మిగిలిన జీవితాన్ని ప్రశాంతంగా గడుపుతాం. ప్రభుత్వం మాపై దయ చూపి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి" అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు.ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తే వచ్చే నిధులతో ఎవరైనా దాతలు, సేవా సంస్థలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి మిగిలిన



సహాయం అందించి ఒక చిన్న గదైనా పూర్తి చేసి ఇస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు. "ఒక్క రూపాయి సహాయం చేసినా అది మా జీవితానికి ఎంతో విలువైనది. దాతలు ముందుకు వస్తే జీవితాంతం రుణపడి ఉంటాం" అని వేడుకుంటున్నారు.

గ్రామస్థులు కూడా ఈ వృద్ధ దంపతుల పరిస్థితి చూసి చలించిపోతున్నారు. అర్హులైన వీరికి వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, వృద్ధాప్య పింఛన్‌తో పాటు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నేటి సమాజంలో ప్రతి ఒక్కరికీ నివాస హక్కు ఉండాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ వృద్ధ దంపతుల జీవితం ఒక పరీక్షగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు, దాతలు స్పందించి ఈ నిరుపేద వృద్ధ దంపతులకు తలదాచుకునే శాశ్వత నివాసం కల్పించి వారి కన్నీళ్లకు ముగింపు పలుకుతారా? లేక వారి ఆశలు మళ్లీ నిరాశగానే మిగిలిపోతాయా? అనే ప్రశ్నకు సమాధానం రావాల్సి ఉంది.

# నర్సులను గ్లామర్ కోసం కాదు.. ప్రాణాలు కాపాడే దేవతలుగా చూడండి! మియాపూరం శశి కాంత్

**బాన్సువాడ ఆర్ సి జూన్ 15 ప్రజా జ్యోతి** ఒక రోగి ప్రాణం ప్రమాదంలో ఉన్నప్పుడు మొదట పరుగెత్తి వచ్చే వ్యక్తి ఎవరంటే రాత్రంతా నిద్ర మానుకుని రోగి పరిస్థితిని గమనించే వ్యక్తి ఎవరు, డాక్టర్ వెళ్లిపోయిన తర్వాత కూడా గంటల తరబడి రోగి పక్కనే నిలబడి సేవ చేసే వ్యక్తి ఎవరు ఈ ప్రశ్నలకు సమాధానం ఒక్కటే.. నర్స్. అయితే సమాజం నిజంగా నర్సులను ఆ గౌరవంతో చూడడం లేదన్నారు ఇప్పటికీ వారిని కొన్ని పాత అభిప్రాయాలు, సినిమాల్లో చూపించే గ్లామర్ కోణం ద్వారానే అంచనా వేస్తోందాన్నారు.నర్సుల పట్ల సమాజం వ్యవహరిస్తున్న నర్సులను కేవలం అందం, యూనిఫామ్, గ్లామర్ కోణంలో చూపించే ధోరణి పెరుగుతోందని, వారి నిజమైన సేవలను చాలా మంది గుర్తించడం లేదని శశి కాంత్ పేర్కొన్నారు. నర్సుల యూనిఫామ్ కంటే వారి సేవే ముఖ్యమైనది" అన్న మాట. ఒక వ్యక్తి ప్రాణం నిలబెట్టడానికి రోజుకు 12 గంటలు, 16 గంటలు పనిచేసే నర్సుల గురించి మాట్లాడేటప్పుడు వారి దుస్తుల గురించి కాకుండా వారి సేవల గురించి మాట్లాడాలని ఆయన అభిప్రాయపడ్డారు

ఆయన ప్రస్తావించిన మరో కీలక అంశం వేతనాలు. అనేక ఆసుపత్రుల్లో నర్సులు ఎదుర్కొంటున్న తక్కువ జీతాలు, అధిక పని గంటలు, మానసిక ఒత్తిడి గురించి సమాజం పెద్దగా మాట్లాడటం లేదని ఆరోగ్య రంగానికి చెందిన పలువురు నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారన్నారు ఒకవైపు ప్రాణాలను కాపాడే బాధ్యత.. మరోవైపు కుటుంబాలకు దూరంగా షిఫ్ట్ డ్యూటీలు.. అయినప్పటికీ వారికి దక్కాల్సిన గుర్తింపు పూర్తిగా రావడం లేదనే చర్చ ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే కరోనా మహమ్మారి సమయంలో ప్రపంచం మొత్తం ఒక నిజాన్ని చూసింది. డాక్టర్లతో పాటు నర్సులు కూడా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలు అందించారు. కుటుంబ సభ్యులను నెలల తరబడి చూడకుండా ఆసుపత్రుల్లోనే ఉండి వేలాది మంది ప్రాణాలను కాపాడారు. అప్పుడు వారిని "హెల్త్‌కేర్ హీరోలు" అని కొనియాడిన సమాజం.. ఈరోజు కూడా అదే గౌరవాన్ని కొనసాగిస్తున్నదా అనే ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది. మీడియాలో మరో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. నర్సుల వృత్తిని ఇప్పటికీ చాలామంది తక్కువగా అంచనా వేస్తున్నారా? వారి పని కేవలం డాక్టర్‌కు సహాయం చేయడమేనా? లేక రోగి చికిత్సలో సమానమైన బాధ్యత వహిస్తున్నారా? అనే అంశాలపై వేలాది మంది తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో రోగి



కష్టాల్లో ఉన్నప్పుడు అతని పక్కన ఎక్కువ సమయం గడిపేది నర్సే అని మందు వేయడం నుంచి మానసిక ధైర్యం చెప్పడం వరకు అనేక బాధ్యతలు నిర్వర్తించే ఈ వృత్తికి మరింత గౌరవం, మెరుగైన వేతనాలు, సరైన పని పరిస్థితులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇక నర్సులను కేవలం యూనిఫామ్‌తో కాదు.. వారి సేవాభావంతో చూడాలని మియాపూరం శశి కాంత్ వారి గురించి అభిప్రాయ పడ్డారు. ఇది విశ్లేషణ. ఇది కేవలం సమాజం ఆలోచించాల్సిన విషయమన్నాడు

డాక్టర్లతో సమానంగా నర్సుల సేవలకు సమాజంలో గౌరవం లభిస్తున్నదా అని అన్నారు తక్కువ జీతాలు, అధిక పని భారం మధ్య పనిచేస్తున్న నర్సులకు మరింత గుర్తింపు అవసరమా .. మియాపూరం శశి కాంత్ ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రాణాలు కాపాడే నర్సులకు గౌరవం ఎందుకు దక్కడం లేదని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నతన్నారు.

# ప్రజావాణికి 93 దరఖాస్తులు

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 15. (ప్రజాజ్యోతి)** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 93 దరఖాస్తులు వచ్చాయని భూ సమస్యలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపాధి, గృహాలు, రెవెన్యూ , ఇతర శాఖలకు సంబంధించిన వినతులు ప్రజలు సమర్పించారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్, ఎన్ వి గిరి, జెడ్పి సీఈవో చందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# మాందాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో పాఠ్య పుస్తకాల పంపిణీ



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 15** బీబీపేట మండలంలోని మాందాపూర్ గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రారంభం సందర్భంగా సర్పంచ్ హరీష్ యాదవ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సారయ్య, పంచాయతీ సెక్రెటరీ గంగూబాయి, ఉప సర్పంచ్ సంతోష్, పాఠశాల చైర్మన్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ హరీశ్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు సమాజ అభివృద్ధికి పునాదులుగా నిలుస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం ప్రజా ప్రభుత్వం అందజేస్తుందని అలాగే మెరుగైన సౌకర్యాలు కల్పించబడుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని,విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలను కూడా నేర్చుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ హరీష్ యాదవ్, ఉప సర్పంచ్ సంతోష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సారయ్య, గ్రామ సెక్రెటరీ గంగుబాయి, పాఠశాల చైర్ పర్సన్, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ పిలుపుతో రెడ్ క్రాస్ పాటర్న్ మెంబర్ గా చేరిన జిల్లావాసి కిషోర్ కుమార్:

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 15. (ప్రజాజ్యోతి)** రెడ్ క్రాస్ ప్యాట్రన్ మెంబెర్ గా రూపాయలు 25000 చెల్లించి నిజాంసాగర్ మండలములోని బ్రాహ్మణపల్లి , గ్రామానికి చెందిన పట్లోళ్ల కిశోర్ కుమార్, సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ ప్యాట్రన్ మెంబర్ గా సభ్యత్వం తీసుకోవడం జరిగింది. కిషోర్ కుమార్ విద్యాపరంగా మరియు ధార్మికంగా చేస్తున్న సేవలను కలెక్టర్ కొనియాడడం జరిగింది.



ఇలాంటి సామాజిక కార్యక్రమాలను ఇంకా చేయాలని ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు రెడ్ క్రాస్ ఒక గొప్ప వేదిక అని వారు తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకుంటున్న ఉద్యోగ, ఉపాధ్యాయ బృందాన్ని అందరినీ కూడా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు వారిని ప్రోత్సహించిన పిఆర్టియు ఉపాధ్యాయ సంఘ బాధ్యులను అభినందించారు

జిల్లా లోని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రెడ్ క్రాస్ లో సోమవారం సభ్యత్వం తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా అడిషనల్ కలెక్టర్ యన్ వై గిరి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ డా.శశికుమార్ మరియు పిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అల్లాపూర్ కుశాల్ మరియు పుట్ట శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# లైబ్రరీకి తాళం.. పేపర్ల అమ్మకాలకే పరిమితం!,

**ప్రజా జ్యోతి బోధన్. జూన్. 15..బోధన్,** పెంటాఖుర్దు: నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెంటాఖుర్దు గ్రామంలో ప్రజల విజ్ఞాన వికాసం కోసం ఏర్పాటు చేసిన గ్రామ లైబ్రరీ నిర్వీర్యంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ పెద్దల నిర్ణయం మేరకు ఓ వికలాంగుడికి నెలకు రూ.2,000 వేతనం ఇస్తూ లైబ్రరీ నిర్వహణ బాధ్యతలు అప్పగించినప్పటికీ, లైబ్రరీని ప్రజలకు అందుబాటులో ఉంచకుండా తాళం వేసి ఉంచుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లైబ్రరీకి వచ్చే దినపత్రికలను విక్రయించుకుంటూ, పాఠకులకు సేవలు అందించకపోవడం వల్ల విద్యార్థులు, యువత, పుస్తక ప్రియులు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని, సంబంధిత అధికారులు స్పందించి లైబ్రరీని క్రమం తప్పకుండా తెరిచి ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. లిఇందులోనే భాగంగా బయోమెట్రిక్ వేలిముద్ర పెటించుకొని 50% మతిస్థిమితం లేని రవి అనే వ్యక్తి ఖాతాలో నుండి వ్యక్తి 37000రూ తసుకున్నాడు. మరికొందరి ఖాతాలో నుండి ఇలా వెయ్యిలలో రూపాయలు తీసేసినాడు ఖాతాలో నుండి ప్రజలు దీనిపై వెంటనే పరిశీలించి చర్య తీసుకోనగలరని కోరుతున్నారు.



# రాజంపేట మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**విశ్వబ్రాహ్మణుల ఐక్యత, సంక్షేమమే లక్ష్యం**

**మండల అధ్యక్షుడు కమ్మరి నాగరాజు చారి**

కామారెడ్డి రూరల్ జూన్ 15 , ప్రజాజ్యోతి కామారెడ్డి జిల్లా రాజంపేట మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల స్వామి, జిల్లా కోశాధికారి చంద్రశేఖర చారి, తాడ్వాయి మండల మాజీ అధ్యక్షుడు కమ్మరి రాజు సమక్షంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించబడింది. సంఘం మండల అధ్యక్షునిగా రాజంపేటకు చెందిన కమ్మరి నాగరాజు చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వడ్ల స్వామి చారి (తలమడ్ల), కోశాధికారిగా కుంబాజి సుమన్ చారి (రాజంపేట) బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యక్షులుగా కమ్మరి యాదగిరి చారి (గుండారం), కుంబాజి నాగభూషణం చారి (రాజంపేట) ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా వడ్ల బ్రహ్మాచారి (గుండారం), కుంబాజి హనుమండ్లు చారి (రాజంపేట), కమ్మరి దుర్గాప్రసాద్ (తలమడ్ల) బాధ్యతలు స్వీకరించారు. సంఘ సలహాదారుగా వడ్ల రామలింగం (కొండాపూర్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కమ్మరి నాగరాజు చారి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి విశ్వబ్రాహ్మణ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు మండలంలోని విశ్వబ్రాహ్మణుల ఐక్యత, అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రతి సభ్యునికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.



జిల్లా నాయకులు మాట్లాడుతూ నూతన కార్యవర్గం సమిష్టిగా పనిచేసి సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. సంఘ సభ్యుల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ సామాజిక, విద్యా, ఆర్థిక రంగాల్లో విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.
నూతన కార్యవర్గ సభ్యులను ఈ సందర్భంగా పలువురు సంఘ పెద్దలు, సభ్యులు, ప్రజాప్రతినిధులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# కామారెడ్డి జిల్లాలో బిఎల్ఏ, ఎస్ఐఆర్ మ్యాపింగ్ 90 శాతం పూర్తి

కాంగ్రెస్ క్షేత్రస్థాయి బలోపేతానికి నిదర్శనం: డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్



**నిజాంసాగర్, జూన్ 15 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన బిఎల్ఏ (బూత్ లెవల్ ఏజెంట్లు), ఎస్ఐఆర్ మ్యాపింగ్ కార్యక్రమం 90 శాతం పూర్తైందని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తెలిపారు. నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో పురోగతి సాధ్యమైందన్నారు.ప్రతి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో బిఎల్ఏ, ఎస్ఐఆర్ మ్యాపింగ్ కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు.జిల్లాలోని అన్ని మండలాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.మిగిలిన 10 శాతం మ్యాపింగ్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేసి, ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.పార్టీ నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయడం వల్లే ఈ విజయవంతమైన పురోగతి సాధ్యమైందని ఆయన అభినందించారు.రానున్న రోజుల్లో ప్రజలకు మరింత చేరువ కావడం, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తరించడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు."90 శాతం మ్యాపింగ్ పూర్తి కావడం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అంకితభావానికి నిదర్శనం. మిగిలిన ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేసి జిల్లాలో పార్టీని మరింత పటిష్టంగా తీర్చిదిద్దుతాం" అని డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పేర్కొన్నారు.

# విద్యార్థులకు స్వాగతం.. ఆనందోత్సాహాల మధ్య ప్రారంభమైన కొత్త విద్యా సంవత్సరం

**శివాయిపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో పునఃప్రారంభ వేడుకలు**

**విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడమే ప్రభుత్వ పాఠశాలల లక్ష్యం**

**ఉపాధ్యాయులు**

**కామారెడ్డి రూరల్ జూన్ 15 ప్రజాజ్యోతి** వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ పాఠశాలలు సోమవారం పునఃప్రారంభం కావడంతో కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం శివాయిపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ (ఏం పి పి ఎస్) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సందడిగా మారింది. కొత్త విద్యా సంవత్సరానికి శ్రీకారం చుడుతూ పాఠశాల సిబ్బంది విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల అలంకరణలతో ముస్తాబు చేసి, విద్యార్థులను పుష్పాలతో, చప్పట్లతో, శుభాకాంక్షలతో ఆహ్వానించారు. చిన్నారుల కేరింతలు, ఉపాధ్యాయుల ఆప్యాయతతో పాఠశాల ఆవరణ పండుగ వాతావరణాన్ని తలపించింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి సంధ్య బాలరాజ్, ఏ ఏ పి సి చైర్‌పర్సన్ లక్ష్మి, పేరెంట్ కమిటీ చైర్మన్ నవీన్,



ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త విద్యా సంవత్సరానికి శుభారంభం పలికారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంధ్య బాలరాజ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం, మెరుగైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.
ప్రధానోపాధ్యాయులు విక్రాంత్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి చదివే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులలో విద్యతో పాటు నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మకత పెంపొందించేందుకు ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం పెంపు, మెరుగైన ఫలితాల సాధన, నాణ్యమైన బోధనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.[illegible] చైర్‌పర్సన్ లక్ష్మి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పేరెంట్ కమిటీ చైర్మన్ నవీన్ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరంలో క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాఠశాలకు హాజరై ఉపాధ్యాయుల ఆశీస్సులు తీసుకుని కొత్త విద్యా సంవత్సరాన్ని ఆనందంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొని పాఠశాల పునఃప్రారంభ వేడుకలను విజయవంతం చేశారు. కొత్త విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి విద్యలో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.

# ఏటీఎం పిన్ సెట్ చేస్తానని మోసపూరిత లావాదేవీలు

మోసపోయిన బాధితుడు

సైబర్ క్రైమ్ కు చిక్కిన నిందితుడు

సమస్యను చేదించిన పోలీసులు






కామారెడ్డి ప్రతినిధి జూన్ 15. (ప్రజాజ్యోతి)
యెరోళ్ల నర్సింలు తండ్రి భూమయ్య,( 53) కులం మాల, వృత్తి వ్యవసాయం, నివాసం ఇంటి నం. 3-27, లచ్చపేట్ గ్రామం, మాచారెడ్డి మండలం, కామారెడ్డి జిల్లా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాచారెడ్డి ఎక్స్-రోడ్ బ్రాంచ్‌లో సేవింగ్స్ బ్యాంక్ కలిగి ఉన్నాడు ఇటీవల సదరు బ్యాంకులో కొత్త ఏటీఎం కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. తదనుగుణంగా, 26.05.2026న పోస్ట్ ద్వారా బాధితుడి నివాసానికి కొత్త కార్డు వచ్చింది. 27.05.2026న, కొత్తగా వచ్చిన ఏటీఎం కార్డుకు పిన్ సెట్ చేసుకోవడానికి బ్యాంకు పక్కనే ఉన్న ఏటీఎం కేంద్రానికి వెళ్లారు.పిన్ సెట్ చేసే విధానం తెలియకపోవడంతో, అక్కడ ఉన్న ఒక అపరిచిత వ్యక్తి సహాయం కోరి తన ఏటీఎం కార్డును వారికి ఇచ్చారు. ఆ వ్యక్తి పిన్ సెట్ చేసి కార్డును తిరిగి ఇచ్చారు.. 10.06.2026న, తన ఖాతా నుండి డబ్బు తీసుకోవడానికి బ్యాంకుకు వెళ్ళినప్పుడు, తన ఖాతాలో ఎటువంటి బ్యాలెన్స్ లేదని బ్యాంక్ అధికారులు తెలిపారు. ఖాతా లావాదేవీల వివరాలను స్టేట్‌మెంట్ తీసుకుని చూడగా, అందులో రూ మొత్తం 27.05.2026న ఎల్లారెడ్డిపేటలోని ఏటీఎం నుండి ఒక్కొక్కటి రూ. 10,000/- చొప్పున నాలుగు సార్లు,మొత్తం రూ. 40,000/- డ్రా చేయబడ్డాయి. ఆ తర్వాత, 28.05.2026న హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి టెంపుల్ బ్రాంచ్ ఏటీఎం ద్వారా అతని ఖాతా నుండి రూ. 9,000/- డ్రా చేయబడ్డాయి. ఇలా,లావాదేవీల ద్వారా అతని ఖాతా నుండి మొత్తం రూ. 49,000/- మోసపూరితంగా డ్రా చేయబడ్డాయి. డబ్బు డ్రా అయినట్లు ఎటువంటి ఎస్ఎంఎస్ హెచ్చరికలు రాలేదని, దీనివల్ల బ్యాంకుకు వెళ్ళే వరకు ఆ మోసపూరిత లావాదేవీల గురించి తనకు తెలియలేదని కూడా తెలిపారు. అందువల్ల, తనను మోసం చేసి, ఏటీఎం కార్డును మార్చివేసి, తన బ్యాంకు ఖాతా నుండి రూ. 49,000/- మోసపూరితంగా డ్రా చేసిన అపరిచిత వ్యక్తులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరారు.

# 50 రోజుల తర్వాత పాఠశాలల్లో సందడి.. గూడెం గ్రామంలో ఘనంగా "బడిబాట" కార్యక్రమం

**2026--27 విద్యా సంవత్సరానికి ఘన స్వాగతం.. విద్యార్థులకు ఆత్మీయ ఆహ్వానం**

**పాల్గొన్న గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్**

**కామారెడ్డి రూరల్ జూన్ 15 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో వేసవి సెలవులు ముగియడంతో దాదాపు 50 రోజుల అనంతరం సోమవారం 2026--27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ "బడిబాట" కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. కొత్త విద్యా సంవత్సరానికి శ్రీకారం చుడుతూ పాఠశాల ఆవరణ పండుగ వాతావరణాన్ని తలపించింది. పాఠశాలకు వచ్చిన చిన్నారులను ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ఆత్మీయంగా ఆహ్వానించారు. విద్యార్థులకు పూలతో స్వాగతం పలుకుతూ, చప్పట్ల నడుమ తరగతి గదుల్లోకి ఆహ్వానించడం అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, ఇతర సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకుండా ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. విద్యే సమాజ అభివృద్ధికి బలమైన పునాది అని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో చదివి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు కుమార్ మాట్లాడుతూ, కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు



విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మక కార్యకలాపాలకు కూడా ప్రాధాన్యత ఇస్తామని వివరించారు.
ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి సమయపాలన పాటిస్తూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని సూచించారు. చదువుతో పాటు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. "బడిబాట" కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల చేరికలను పెంచేందుకు ప్రత్యేక ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి చిన్నారి పాఠశాలలో చేరి చదువుకోవాలనే లక్ష్యంతో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు కలిసి ప్రజలకు సందేశం అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన బోధన, విద్యార్థుల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను తల్లిదండ్రులకు వివరించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో గూడెం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం విద్యార్థుల సందడి, నవ్వులు, ఉత్సాహంతో కళకళలాడింది. చిన్నారులు కొత్త పుస్తకాలు, కొత్త ఆశయాలతో తరగతి గదుల్లోకి అడుగుపెడుతూ తమ విద్యాభ్యాసాన్ని ప్రారంభించారు. గ్రామ ప్రజలు కూడా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. "ప్రతి చిన్నారి బడికి -- ప్రతి కుటుంబం విద్యకు తోడ్పాటు" అనే సందేశంతో నిర్వహించిన ఈ "బడిబాట" కార్యక్రమం గ్రామంలో విద్య పట్ల మరింత చైతన్యాన్ని తీసుకొచ్చింది.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కుల పంపిణీ

ఎం ఈ ఓ శ్రీహరి




**గాంధారి, జూన్ 15 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని గౌరారం కలాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ సువర్ణ అనిల్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.నూతన విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడిన వారు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని సమయపాలన పాటించేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సర్పంచ్ సువర్ణ అనిల్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ సంతోష్, అంజాగౌడ్, రవీందర్ గౌడ్, రమేష్, ఉపాధ్యాయులు రాములు, సాహెద్ బాబు, ఉమామహేశ్వర్, నిరోషా, సరోజ, సరిత, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని, పిసిసి అధ్యక్షున్ని విమర్శించే స్థాయి ప్రశాంత్ రెడ్డిది కాదు.ఆయన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు,

**బాధ్యత లేని ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి మొదటి స్థానంలో ఉంటాడు.**

**బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్..**

**ప్రజాజ్యోతి, బాల్కొండ జూన్ 15** 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వివిధ హోదాలలో పనిచేసిన ప్రశాంత్ రెడ్డికి కమిషన్లు వస్తే తప్ప ఏ పని చేయని అలవాటు ఉంది.ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఆయనకు కనీస బాధ్యత కూడా లేదు. ప్రశాంత్ రెడ్డి ఏనాడు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఈ సమస్య ఉందని అధికారులకు చెప్పలేదు హైదరాబాదులో సెక్రటేరియట్ వెళ్లి నియోజకవర్గానికి ఈ పని కావాలి ఈ పని పెండింగ్ లో ఉందని ఏనాడు అడగలేదు. ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి గారికి కనీస బాధ్యత లేదా ? ప్రశాంత్ రెడ్డి గారికి ఏదైనా పని చేస్తే కమిషన్ రావాలి కమిషన్ లేనిదే పనిచేయని సంస్కృతి ఆయనది.భీంగల్ లో వంద పడకల ఆసుపత్రి పూర్తికాకపోవడానికి కారణం ప్రశాంత్ రెడ్డి గారే 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఆసుపత్రిని పూర్తి చేయలేదు బిల్లులన్ని పెండింగ్ లో పెట్టి అభివృద్ధి చేస్తున్న అంటూ మభ్యపెట్టారు.మా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేస్తామని చెప్పారు.అవును తప్పకుండా వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.మీరు పెండింగ్ లో పెట్టిన ఆసుపత్రి బిల్లులని క్లియర్ చేస్తున్నాం, పనులు జరుగుతున్నాయి తప్పకుండా పూర్తవుతాయి. ఎన్నికల సందర్భంగా ప్రజలకు బడ్జెట్ లేని గృహలక్ష్మి పేరు మీద ఇండ్లకు తప్పుడు ధ్రువపత్రాలు ఇచ్చి మభ్యపెట్టినట్లు,కుల సంఘాలకు ఇష్టం వచ్చినట్లు భవన నిర్మాణాల కొరకు బడ్జెట్ లేని పత్రాలు ఇచ్చి మభ్యపెట్టినట్లు భీంగల్ మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు కూడా ఎటువంటి బడ్జెట్ అలోకేషన్ లేకుండా ఎన్నికల స్టంట్ కొరకు మంజూరు చేసినట్లు చేసి పనిచేయించారు. కనీసం దానికి బడ్జెట్ కూడా ప్రతిపాదించలేదు ఆ పని ఏవిధంగా జరుగుతుందో ప్రశాంత్ రెడ్డి చెప్పాలి.ఈ విధంగా ప్రజలను, కుల సంఘాలను,భీంగల్ పట్టణ ప్రజలను మోసం చేసిన చరిత్ర ప్రశాంత్ రెడ్డి గారిది.పది సంవత్సరాలు అధికారంలో ఉండి భీంగల్ లో బస్ డిపోను తెరవలేదు ఎన్నికల సమయంలో బస్టాండ్ కు రంగులు వేసి ఆర్మూర్ నుంచి నాలుగు బస్సులు తెచ్చి పార్కింగ్ చేసి ఒక కంట్రోలర్ను పెట్టి బస్ డిపో తెరిపించాను అని చెప్పారు.వారు అధికారంలో ఉన్నప్పుడు భీంగల్ బస్ డిపో కొరకు ఎన్ని బస్సులను కేటాయించారో ప్రోసిడింగ్ కాపీని ప్రశాంత్ రెడ్డి గారు చూపించాలి.భీంగల్ బస్ డిపో తెరిపిస్తామని నేను ఏనాడూ హామీ ఇవ్వలేదు ప్రాక్టికల్ గా వర్కౌట్ కానప్పుడు ప్రజలను మభ్య పెట్టడం తప్పుదోవ పట్టించడం నా మరియు కాంగ్రెస్ పార్టీ నైజం కాదు.గత ప్రభుత్వం అరకొర నిధులను మంజూరు చేసి భీంగల్ పట్టణాన్ని అభివృద్ధిలో వెనుకకు నెట్టింది కానీ ఇప్పుడు ఈ ప్రజా ప్రభుత్వం ద్వార నగరాభివృద్ధి,అమృత్ 2.0,ఎఖీ×ఐజ ద్వారా 54 కోట్ల రూపాయలను మంజూరు చేయించి పనులు చేయిస్తున్నాం.యుద్ధం వల్ల దీ ధర పెరిగిపోయినందున పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. అయినప్పటికీ కాంట్రాక్టర్లను హెచ్చరించి పనులు చేయకపోతే టెండర్లను రద్దు చేస్తామని చెప్పాం ఇప్పుడు పనులు చేయని కొంతమంది కాంట్రాక్టర్ల టెండర్లను రద్దు చేశాం, పనులు రీటెండర్ చేయిస్తున్నాం.మాది వెనక్కి తగ్గే నైజం కాదు ప్రశాంత్ రెడ్డి గారికి ఏ అనుమానం అవసరం లేదు మీలా తప్పుకొని మేము పక్కకు వెళ్ళలేము



కచ్చితంగా ప్రజా ప్రభుత్వం అనుకున్న పనులు చేసి తీరుతుంది.వరదలకు కొట్టుకుపోయిన బ్రిడ్జ్ గురించి ప్రశాంత్ రెడ్డి ఏనాడైనా ప్రభుత్వానికి తెలిపాడా కనీసం జిల్లా కలెక్టర్ గారికి సమస్య గురించి అడిగారా కేవలం ప్రభుత్వాన్ని ఏ విధంగా విమర్శిద్దామని ఆతృత తప్పితే ప్రజల సౌకర్యాలను మెరుగుపరుద్దామన్న ఆలోచనే లేదు. అధికారులతో ఫోన్ లో స్పీకర్ పెట్టి మాట్లాడి సోషల్ మీడియాలో పోస్ట్ చేసుకోవడం తప్పితే ఏనాడైనా చిత్తశుద్ధితో ప్రజల తరఫున అధికారులను అడిగింది ఉందా,ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి గారు ఆయన బాధ్యతను ఆయన సక్రమంగా నిర్వహించాలి.ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించారు కదా మీకు ఆ బాధ్యత లేదా ఏమైనా కమిషన్లు వస్తే తప్పితే తమరు పని చేయరా అని అన్నారు.

# మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ఆదేశంతో రైతులకు అండగా భీమ్‌గల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

**రైతులను ఇబ్బందులకు గుర చేస్తున్న యూరియా యాప్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి,యూరియాను విరివిగా రైతులకు అందుబాటులో ఉంచాలి**





**ప్రజాజ్యోతి,భీమ్‌గల్,జూన్ 15** రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా పంపిణీ యాప్‌ను తక్షణమే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న సులభమైన విధానాన్ని పునరుద్ధరించాలని భీమ్‌గల్ మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొనకంటి నరసయ్య డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు యూరియా యాప్ వల్ల ఇబ్బందులు పడుతున్న రైతన్నలకు అండగా ఉండటానికి సోమవారం భీమ్‌గల్ మండల కేంద్రంలోని సుమంగళి చౌరస్తాలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా దొనకంటి నరసయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి కొత్త కొత్త నిబంధనలతో వారిని మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. యూరియా పంపిణీ కోసం ప్రవేశపెట్టిన యాప్ రైతులకు ఉపయోగకరంగా కాకుండా భారంగా మారిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సమస్యలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేమి, సర్వర్ సమస్యలు, యాప్ పనిచేయకపోవడం వంటి కారణాలతో రైతులు గంటల తరబడి ఎరువుల కేంద్రాల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.పంటకు కావాల్సినంత యూరియా ఇవ్వకుండా సగానికి కుదించి ఇవ్వడం వళ్ళ రైతుల పంట దిగుబడి ప్రశ్నర్థకంగా మారిందన్నారు.వ్యవసాయ పనులు అత్యంత కీలక దశలో ఉన్న సమయంలో యూరియా కోసం రైతులు కార్యాలయాలు, ఎరువుల దుకాణాల చుట్టూ తిరగాల్సి రావడం దురదృష్టకరమన్నారు. రైతు అవసరాలను దృష్టిలో పెట్టకుండా తీసుకున్న ఈ నిర్ణయం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు పొందేవారని, ఇప్పుడు యాప్ పేరుతో అనవసరమైన నిబంధనలు విధించి రైతులను మానసికంగా, ఆర్థికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సమయానికి అందించడంతో వ్యవసాయ రంగం బలోపేతం అయిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేసి, ఎరువుల పంపిణీని పాత విధానంలో కొనసాగించాలని,రైతులకు యూరియా విరివిగా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసారు.లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలిసి పోరాటం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేష్, మాజీ జడ్పీటీసీలు చౌటుపల్లి రవి, కౌన్సిలర్లు బొదిరె నరసయ్య, మల్లెల ప్రసాద్, నాయకులు రాజు నాయక్, మూత లింబాద్రి, సిద్ధపల్లి రాములు, సాగర్, తోట లింగం తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని యూరియా యాప్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు.

# కంటోన్మెంట్లో రూ. 800 కోట్ల విలువైన 8 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి

**హైదరాబాద్ :** సోమవారం నాడు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలని బీఆర్ఎస్ నేతలు కలిసారు. కంటోన్మెంట్ తిరుమలగిరి మండలం తొకట్ట సర్వే నంబర్ 157/1లో ఉన్న 8 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరుతూ సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్ మాట్లాఉతూ ఈ భూమి చారిత్రాత్మకంగా "పోరంబోకు సర్కారీ" ప్రభుత్వ భూమిగా గుర్తించబడిందని, 1955 నుండి ఉన్న రికార్డులు, 1975-76 భూ ఆక్రమణ చట్టం కింద జరిగిన చర్యలు, అలాగే పలు న్యాయపరమైన విచారణలు ప్రభుత్వ హక్కులను నిరంతరం సమర్థించాయని వెల్లడించారు. ఎనిమిది ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించబడింది మరియు దశాబ్దాలుగా న్యాయపరమైన, పరిపాలనా ప్రక్రియలకు లోబడి ఉంది. ఈ భూమిపై ప్రైవేట్ వ్యక్తుల హక్కుల వాదనలను కోర్టులు మరియు రెవెన్యూ అధికారులు పలుమార్లు తిరస్కరించారు. 2025లో కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే గణేష్ మరియు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇదే భూమిలో 6000 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనలో ఈ భూమిని ప్రభుత్వ భూమిగా పరిగణించారు. అయితే ప్రస్తుతం ఈ భూమి ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లినట్లు, చుట్టూ ప్రహరీ నిర్మించబడినట్లు సమాచారం రావడంతో



స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు. దాదాపు రూ.800 కోట్ల విలువైన ప్రజా ఆస్తి, ప్రభుత్వ హక్కులు పదేపదే గుర్తించబడినప్పటికీ, ఎలా ప్రైవేట్ ఆధీనంలోకి వెళ్లింది. భూమి హక్కులు, సరిహద్దులు, స్వాధీనం మరియు ప్రస్తుత స్థితిపై తక్షణ విచారణ చేపట్టాలి. రెవెన్యూ, సర్వే మరియు న్యాయపరమైన చారిత్రక రికార్డులను పరిశీలించాలి. రెవెన్యూ, సర్వే మరియు న్యాయ శాఖలతో సంయుక్త ధృవీకరణ నిర్వహించాలని కలెక్టర్ను క్రిషాంక్ కోరారు.

# నేరల్ తండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**గాంధారి, జూన్ 15 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని నేరల్ తండా ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బస్సి రవీందర్ హాజరై విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్, సొసైటీ డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ నాయక్ మాట్లాడుతూ..విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. పాఠ్యపుస్తకాల పంపిణీ ద్వారా విద్యార్థులు విద్యా సంవత్సరాన్ని సక్రమంగా ప్రారంభించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ లక్ష్మి రాంమోహన్ రాథోడ్, ప్రధానోపాధ్యాయులు దేవులా, మెంబర్ బస్సి ఇందల్ సింగ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బస్సి బంత్య, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోగిన బడిగంట





**సదాశివనగర్, జూన్ 15 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలో పాఠశాలల్లో బడి గంట మోగింది వేసవి సెలవులు ముగింపు పలకగా 2026-27 సంవత్సరంకు గాను మండలంలోని అన్ని గ్రామాల్లో పాఠశాలలో నేటి నుంచి ప్రారంభమయ్యాయి మొదటి రోజు నుంచి విద్యార్థులను స్వాగతించేందుకు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు బడిబాట కార్యక్రమాలు గ్రామాలలో తల్లిదండ్రుల సమక్షంలో కొనసాగించారు. పిల్లల దినచర్య స్కూలు సమయానికి అలవాటు చేయడంలో తల్లిదండ్రులు నిమగ్నమయ్యారు. విద్యార్థులు కొత్త పుస్తకాలు కొత్త స్నేహితులు కొత్త తరగతి గదుల మధ్య విశాలమైన ఆట స్థలాల్లో స్నేహితుల మధ్య ప్రార్థన సమయానికి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.

# మూడు ముక్కల ఆట ఆరుగురు అరెస్ట్

**--35,700 నగదు,5 మొబైల్ ఫోన్లు 4 మోటర్ సైకిల్లు స్వాధీనం**



**సదాశివనగర్, జూన్ 15 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం మూడేగాం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి పట్టుకున్నారని ఎస్సై పుష్పరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ముడేగం గ్రామ శివారులో మూడుముక్కల ఆట స్థావరంపై పోలీసులు దాడి చేసి ఆరుగురిని పట్టుకోవడం జరిగింది వారి వద్ద 35,700 రూపాయల నగదు 05 సెల్ ఫోన్లు నాలుగు మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. విశ్వాసనీయ సమాచారం మేరకు పేకాట ఆడుతున్న తవరం పై దాడి చేసి వారిని అరెస్టు చేశామన్నారు. వీరి పై కేసు నమోదు చేసి తదుపరి విచారణ కొనసాగుతుంది అన్నారు. డ్యూటీ సిబ్బందికి ఎస్సై పుష్పరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక



**సదాశివనగర్, జూన్ 15 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ మల్లుపేట్ గ్రామ అధ్యక్షుడిగా పాల్వంచ పెద్ద నరసయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు పల్వంచ పెద్ద నరసయ్య. ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అన్నారు. ఈ ఎన్నిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. ఆదేశానుసారం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సంగ్య నాయక్. పద్మాజివాడి పి ఎస్ ఎస్ చైర్మన్ గంగాధర్. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్. సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి. బత్తుల రామ్ రెడ్డి. సుతారి గంగారం. మల్లుపేట్ గ్రామ సర్పంచ్ ఆకారం మహేష్ రెడ్డి. ఉప సర్పంచ్ హరీష్. సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద సారు చెప్పారు... ఇలా వచ్చారు అలా వెళ్లారు.



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) జూన్. 15** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామం. పెద్ద చెరువు సర్వేపై గ్రామస్తుల ఆగ్రహం.. అధికారుల తీరుపై పాలు అనుమానాలు ఇందల్వాయి పెద్ద చెరువులో సోమవారం నాడు నిర్వహించిన భూ సర్వే పై ఇందల్వాయి గ్రామస్తులు అధికారులకు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నంత అధికారులు ఆదేశానసరం కబ్జాకు గురి అయిన భూమిలను రక్షించవలసిన అధికారులే చెరువు శిఖం భూమికి శాపంగా మారినట్లు గ్రామస్తులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి చెరువులో కబ్జా చేసిన భూములను రక్షించిన అధికారులే సర్వేను తూతూ మంత్రంగా చేయడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు అధికారుల తీరుపై పాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు గతంలో రెండు సంవత్సరాల క్రితం చేసిన సర్వే వేరు సోమవారం చేసిన సర్వే వేరు గా ఉందని వారన్నారు. ఇందల్వాయి పెద్ద చెరువులో సుమారు 400 పై ఎకరాలు ఉండగా కబ్జాదారుల పుణ్యమని ఇప్పుడు 300 ఎకరాలు మాత్రమే ఉన్నాయని మిగతా భూమి మొత్తం కబ్జా చేశారని వారు అన్నారు. సోమవారం చేసిన సర్వే అధికారుల తీరుపై అనుమానం వేస్తుందని పలువురు గ్రామస్తులు బాటంగానే అధికారులను విమర్శిస్తున్నారు. చెరువులో కబ్జాలో ఉన్న వారందరి పట్టా పాస్ బుక్కులుపాసు చూడకుండా ఏమి పట్టించుకోకుండా సర్వే చేయడ ఎంతవరకు సమాజాసమని వారన్నారు. గతంలో అధికారులు సర్వే చేసినప్పుడు హద్దులు తమ చూశామని ఆ హద్దులకు భిన్నంగా సోమవారం నాడు వచ్చిన అధికారులు భిన్నంగా వ్యవహరించాలని అధికారుల తీరు తమ అనుమానం పడవలసి వస్తుందన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నంత అధికారులు పట్టించుకోని కబ్జాకు గురి అయిన చెరువు భూములను కాపాడాలని అధికారులను గ్రామస్తులు వేడుకున్నారు. ఆయన అధికారులు మాట వినకుండా కబ్జాకు గురి చేసిన వారిలో కొందరు పెత్తందారుల ఫోన్లో వల్ల అధికారులు తూతూ మంత్రంగా సర్వే నిర్వహించారని గ్రామస్తులు రాబోతున్నారు పై అధికారుల స్పందించి కబ్జాపూర్ లో నుండి కాపాడాలని గ్రామస్తులు అంటున్నారు

# యూరియా బుకింగ్ యాప్‌లో లోపాలు సవరించాలి.


రైతులపై అదనపు భారం మోపొద్దు: వడ్డీ మోహన్ రెడ్డి



**ఎడపల్లి, జూన్ 15 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా బుకింగ్ యాప్‌లోని సాంకేతిక లోపాలను వెంటనే సవరించి రైతులకు అనుకూలమైన పంపిణీ విధానాన్ని అమలు చేయాలని బోధన్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ వడ్డీ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎడపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ప్రస్తుతం యూరియా పంపిణీ కోసం రూపొందించిన యాప్‌లో మండలాన్ని ప్రామాణిక యూనిట్‌గా పరిగణించడం వల్ల గ్రామీణ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. యాప్ సూచిస్తున్న పంపిణీ కేంద్రాలు రైతుల గ్రామాలకు దూరంగా ఉండటంతో అదనపు రవాణా ఖర్చులు భరించాల్సి వస్తోందని, దీంతో రైతులపై అనవసర ఆర్థిక భారం పడుతోందన్నారు. రైతులకు సమీపంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) లేదా ప్రభుత్వ అనుమతి పొందిన ఎరువుల విక్రయ కేంద్రాలను యూరియా పంపిణీ కేంద్రాలుగా గుర్తించాలని కోరారు. అలాగే ప్రస్తుత వానాకాలం సాగు సీజన్‌లో ఎకరానికి ఎన్ని యూరియా బస్తాలు కేటాయిస్తారనే అంశంపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయకపోవడం రైతుల్లో అయోమయానికి కారణమవుతోందన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కందగట్ల రామచందర్, మండల అధ్యక్షుడు కోలా ఇంద్రకరణ్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ శ్రీధర్‌తో పాటు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరికొండలో యూరియా యాప్ ను తొలగించాలని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మహా ధర్నా

**సిరికొండ( ప్రజా జ్యోతి )జూన్ 15** సిరికొండ మండలం కేంద్రంలో మంగళవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు సిరికొండ మండల అధ్యక్షులు నారాయణ శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూలర్ ఇన్చార్జ్ బాజిరెడ్డి జగన్ హాజరవుతున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో యూరియా విధానం వద్దు . పాత విధానంలోనే రైతులకు యూరియా సిరికొండ మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు మండలంలోని అన్ని గ్రామాల రైతులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది



# ఏటీఎంల వద్ద పోస్టర్లను విడుదల చేసిన పోలీస్ సిబ్బంది





**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్ 15** ఏటీఎం వద్ద అపరిచితుల వద్ద సహకారం కోరవద్దని బాల్కొండ ఎస్సై శైలేందర్ ఆధ్వర్యంలో పోస్టర్లను అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భాస్కర్, రాజేష్,సుకన్య, మమత, నవీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో అండగా.. సీఎం సహాయనిధి

5లక్షల ఎల్.ఓ.సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి

**నిజామాబాదు రూరల్ ( ప్రజా జ్యోతి )జూన్ 15** నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. ధర్పల్లి మండల కేంద్రానికి చెందిన సుంకం నిహాన్య అనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.5 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో లిరూ.5లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులలకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు కాగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్ రాజు, సర్పంచ్ శ్రీనివాస్ ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# పాఠ్యపుస్తకాలు..నోటు బుక్కుల పంపిణి




**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్ 15** బాల్కొండ మండలం లోని చిట్టాపూర్ ఉన్నత పాఠశాల లో సర్పంచ్ సట్ల గంగా ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు,నోటు బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకొని చదువుల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, నర్సారెడ్డి, భృగు మహర్షి, రామారెడ్డి, శ్రీనివాస్,పద్మ, రాజేందర్ గౌడ్,ప్రవీణ్ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల బూత్ ఏజెంట్లకు ఓటరు జాబితా సవరణపై శిక్షణ

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, జూన్15**: ఏర్గట్లలో బూత్ స్థాయి ఏజెంట్లకు ఓటరు జాబితా సవరణలపై శిక్షణ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో కీలక బాధ్యతలపై అవగాహన ఏర్గట్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈరోజు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లకు (బి ఎల్ ఏ ఎస్) ప్రత్యేక ఓటరు సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. రాబోయే ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, ఓటరు జాబితాల్లో తప్పులు లేకుండా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయడం, గ్రామాల్లో బీఎల్ఓలకు (బి ఎల్ ఓ ఎస్) బూత్ స్థాయి ఏజెంట్లు అందించాల్సిన సహకారం వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటర్ల పేర్ల చేర్పు, తొలగింపు, మార్పులు, చిరునామా సవరణలు తదితర అంశాల్లో బీఎల్ఏల పాత్ర ఎంతో కీలకమని అధికారులు వివరించారు. గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించే బీఎల్ఓలకు అవసరమైన సమాచారం అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా సహకరించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహశీల్దార్, మాస్టర్ ట్రైనర్ ఎడ్ల శేఖర్, తహశీల్దార్ కార్యాలయ సీనియర్ సహాయకులు కిరణ్, వెంకటేష్, జీపీఓ రాకేశ్, ఆపరేటర్‌తో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు పాల్గొన్నారు. ఓటరు జాబితాల ఖచ్చితత్వానికి రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం అవసరమని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# గడ్కోల్ గ్రామంలో వరదలపై ముందస్తు చర్యలు తీసుకోవాలి : ఎస్సై రామకృష్ణ

**సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 15** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలపై గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో ఈరోజు గ్రామంలో సమావేశమయ్యారు గ్రామంలో గజ ఈతగాళ్లు ఎంత మంది ఉన్నారని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఎలాంటి రక్షణ కల్పించగలుగుతారు వివరాలు సేకరించారు వరదలు వచ్చినా తర్వాత కాకుండా ముందుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పునరావాస కేంద్రాలు గుర్తించాలని నిత్యవసర వస్తువులు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సండలతా శంకర్, ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, వెల్మ భాను చందర్, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యేను కలిసిన ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రతినిధులు

ఎరువుల సరఫరా పరిమితి పై విన్నపం



**నిజామాబాద్ రూలర్ ( ప్రజా జ్యోతి )**జూన్ 15 నిజామాబాద్ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భూమారెడ్డి, శేఖర్ ల నేతృత్వంలో సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి ఎరువుల సరఫరా , ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి పరిచయం చేసుకున్నారు. యూరియా, డాప్రా సరఫరా పరిమితి పెంచాలని తదితర అంశాలపై ఎమ్మెల్యేకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆ దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లాలో నకిలీ బెడదను అరికట్టేందుకు కృషి చేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్.

**రెంజల్, జూన్ 15(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలం నీలా పేపర్ మిల్ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పాఠశాలల పున ప్రారంభోత్సవ పర్వదినాన ప్రభుత్వం పంపిణీ చేపట్టే పాఠ్య పుస్తకాలను స్థానిక గ్రామ సర్పంచ్ జుబేర్ హైమద్, ఉప సర్పంచ్ అఫ్జల్, అధ్యక్షతన విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జుబర్ హైమద్, ఉప సర్పంచ్ అఫ్జల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల పై ప్రత్యేక శ్రద్ధ వహించి సకల సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పిల్లల భవిష్యత్తుకు తోడ్పడాలని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యాసం అవలంబిస్తున్న విద్యార్థిని విద్యార్థుల ను దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు రెండు జతలు దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, స్కూల్ పరిధిలో క్రీడా మైదానం, తదితర సదుపాయాలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామ ప్రజల తరఫున ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు ముఖిత్, నసీర్ విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.



# కోటగిరి మండల కేంద్రంలోలోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో నుండి అఖండ హరినామ సప్త సమాప్తి.



**కోటగిరి, జూన్ 15, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ విట్టలేశ్వర ఆలయంలో జ్యేష్ట అధికమాస సందర్భంగా నెలరోజుల పాటు నిర్వహించిన అఖండ హరినామ సప్తను సోమవారం నాడు భజన కీర్తనలతో సమాప్తి నిర్వహించారు ఈ సందర్భంగా వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు ఆలయ కమిటీ కట్టు మోహన్ సెట్, కట్టు నాగేష్, సంతోష్, ఆలయ కమిటీ సభ్యులచే వివిధ గ్రామాల నుంచి వచ్చిన వర్కారులకు సత్కరించారు వారికి అందించారు ఈరోజు ఆఖరి రోజున సప్త సమాప్తి సందర్భంగా సాయంత్రం సమయంలో గావు పల్లకి ద్వారా పాండురంగని పాధకలతో గ్రామం మొత్తం ముత్తయిదువాలు మంగళ హారతులతో తలపై నీటి కడవలతో గావ్ పర్ దక్షిణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన వర్కర్లు, భక్తులు, శ్రీ విట్టలేశ్వర ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పోతంగల్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎమ్మే హకీమ్ ఘనంగా జన్మదిన వేడుకలు.

**కోటగిరి, జూన్ 15, ప్రజా జ్యోతి.** కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాల్లో టిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో డాక్టర్ జన్మదిన వేడుకలను పొతంగల్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గురించి మాట్లాడుతూ డాక్టర్ అయినా గాని జల్లపల్లిలో పుట్టిన గ్రామానికి ఎన్నో రకాలుగా సేవలందించి గ్రామస్తులను నెప్పుందించారు ఎవరైనా వెళ్లి నా సమస్య ఎలా ఉందంటే క్షణాల్లో తీర్చే అతను గొప్పతనాన్ని చాటుకున్నారు రంజాన్ మాసంలో పేదవారికి వివిధ గ్రామాలలో రంజాన్ తోఫాగా బట్టలను పంపిణీ చేశారు. గ్రామంలో స్కూల్లో కూడా పెట్టే మీన్స్ పిల్లలకు సక్రమంగా చేయటం లేదని ఆయన కూడా తన వంతు ఆర్థిక సాయం అందించారు నేను పుట్టిన గ్రామానికి ఎంత సేవ చేసినా తక్కువనేనని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో కోటగిరి టిఆర్ఎస్ నాయకులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పేరుకుపోయిన పూడికతోనే వరద ముప్పు

**స్లాబులు తొలగించి వరదకు దారి చూపుతున్నహైడ్రా**

**కొండాపూర్ జూబ్లీ గార్డెన్స్ లో హైడ్రా చర్యలు**

**వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్**

**స్లాబులు తొలగించిన దగ్గర గ్రిల్స్ ఏర్పాటు చేయాంటూ ఆదేశం**



**హైదరాబాద్ :** కాలువలపైన వేసిన స్లాబులే వరదకు కారణంగా నగరంలో పరిణమించింది. కనీసం డీ సిల్టింగ్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చేయడంతో సమస్యల తీవ్రత పెరుగుతోంది. కొండాపూర్‌లోని జూబ్లీగార్డెన్, శంషాబాద్, అత్తాపూర్, రామ్‌దేవ్‌బాబానగర్ ప్రాంతాల్లో వరద ముప్పునకు నాలాల్లో పేరుకుపోయిన పూడికే ప్రధాన కారణంగా హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారి క్షేత్ర స్థాయి పర్యటనలో తెలింది. ప్రతి 3 మీటర్లకు వరద కాలువలను ఓపెన్ చేసే వ్యవస్థ ఉంటే.. డీసిల్టింగ్ పనులు పూర్తి స్థాయిలో జరిగేవని స్థానిక అధికారులు చెప్పారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ శ్రీ డి. జోయెల్ డేవిస్‌తో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు కమిషనర్ పర్యటనలో ఉన్నారు. వందల మీటర్ల కొద్దీ స్లాబ్‌లు తెరవడానికి కూడా వీలు లేకుండా మూసేయడంతో లోతట్టు ప్రాంతాలలో పెద్దమొత్తంలో చెత్త పేరుకుపోయి వరద ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడ్డాయనేది క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు నిర్ధారించారు. బొటానికల్ గార్డెన్స్, శ్రీ రాంనగర్, కొండాపూర్ పోలీసు బెటాలియన్ నుంచి భారీగా వచ్చిన వరద మీనాక్షి టవర్స్‌కు చేరువలో ఉన్న మొండి కుంటకు చేరాలి. మొండికుంట నిండిన తర్వాత ఔటలెట్ ద్వార ముల్లకత్వా చెరువులోకి వెళ్లాల్సిన వరద కాలువలు పూర్తిగా పూడుకుపోవడంతో జూబ్లీ గార్డెన్స్ ను వరద ముంచెత్తిందని చెప్పారు.× స్లాబులు తొలగించి పూడికతీత..శనివారం నుంచే జూబ్లీగార్డెన్స్ ప్రాంతంలో నాలాలపై స్లాబులు తొలగించి పూడికను పెద్దయెత్తున హైడ్రా తొలగిస్తోంది. పక్కనే మీనాక్షి అపార్టుమెంట్స్ ఆవరణ నుంచి 2.15 మీటర్ల వైసాల్యంలో వెళ్లాల్సిన వరద కాలువ మీటరున్నరకు కుంచించుకుపోవడమే కాకుండా.. పైపులైను వేయడంతో వరద పోటెత్తుతోందని అధికారులు గుర్తించారు. అలాగే వరద కాలువను నేరుగా మొండికుంట చెరువులోకి వదిలేయకుండా.. మురుగు నీరును డైవర్ట్ చేసేందుకు ఉద్దేశించి చేపట్టిన కాలువల అనుసంధానంలో ఉన్న లోపాలు కూడా వరద పోటెత్తడానికి కారణమైంది. ఈ సమస్యలను ఒకదాని తర్వాత ఒకటి పరిశీలించిన హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు. నాలాలపై అవసరమైన మేరకు స్లాబులు తొలగించి పూర్తిగా డీసిల్టింగ్ పనులు చేపట్టాలని హైడ్రా కమిషనర్ ఆదేశించారు. డీ సిల్టింగ్ పనులు అయిన తర్వాత ఓపె న్ నాలాలను గ్రిల్స్‌తో మూసేయాలని సూచించారు. ప్రతి 3 మీటర్లకూ తెరచే విధంగా ఈ ఏర్పాట్లుండాలన్నారు.

# ట్రాన్స్‌కో సిబ్బంది నిర్లక్ష్యం..

## ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ సరఫరా

మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ క్షతగాత్రుడి తరలింపు



**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో ఓ లైన్ ఇన్స్పెక్టర్ నిర్లక్ష్యంతో దినసరి ఎలక్ట్రికల్ వర్కర్ కట్ట అశోక్ (30) విద్యుత్తు సరఫరా జరిగి మంటల్లో కాలి తీవ్ర గాయాల పాలయ్యాడు. దాదాపు 80 శాతం అతడికి మంటలతో గాయాలు కాగా మొదట చికిత్స కోసం కరీంనగర్ తరలించగా అక్కడ పరిస్థితి విషమించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఇటీవల గాలివానతో ఆ గ్రామంలోని బైపాస్ రోడ్డులో కొన్ని విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో అట్టి స్తంభాల మరమ్మతులు, విద్యుత్ తీగలు సరి చేసే పనులను ఆ శాఖ సిబ్బంది పిలుపుమేరకు అదే గ్రామానికి చెందిన అశోక్ దినసరి ఎలక్ట్రికల్ వర్కర్ గా గత కొన్ని రోజులుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో బైపాస్ రోడ్డులో ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతు పనులు చేయడానికి అశోక్ సోమవారం వెళ్లాడు. అక్కడ పనులు పర్యవేక్షిస్తున్న లైన్ ఇన్స్పెక్టర్ ఆనంద రావు ధర్మారం సబ్ స్టేషన్ నుంచి ధర్మారం ఫీడర్ కు లైన్ క్లియరెన్స్ ( ఎల్ సి) తీసుకోకుండానే అశోకు ను ట్రాన్స్ ఫార్మర్ ను ఎక్కించాడు. దీంతో అశోక్ ట్రాన్స్ ఫార్మర్ ఎక్కి మరమ్మతులు చేయడానికి ప్రయత్నిస్తున్న క్రమంలోనే అప్పటికే విద్యుత్ సరఫరా ఉండడంతో షాక్ తగిలి దానిపైనే పడిపోయాడు. ఈ సంఘటన ఎల్ ఐ కళ్లెదుటే జరిగింది. దీంతో మంటలు చెలరేగి సదరు యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. మంటల్లో కాలుతున్న విషయాన్ని అక్కడ ఉన్నవారు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వెలుగు చూడగా అది వైరల్ అయింది. షాక్ తగిలిన తర్వాత కరెంటు నిలిచిపోవడంతో బాధితుడిని ట్రాన్స్ ఫార్మర్ నుంచి కిందికి దించగా కాలిన గాయాలతో విలవిలలాడాడు. దీంతో గ్రామస్తులు అతనిని మొదట చికిత్స కోసం కరీంనగర్ లోని ఒక ప్రైవేటు దవాఖానకు తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అశోక్ కు 80శాతం గాయాలైనట్లు ధృవీకరించినట్లు అతని వెంట ఉన్న స్థానిక సర్పంచ్ మేడారం వీర్ పాల్ తెలిపారు. కాగా అతడి పరిస్థితి విషమించగా మెరుగైన చికిత్స కోసం మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు కరీంనగర్ నుంచి హైదరాబాద్ కు క్షతగాత్రుడు అశోకు ను తరలిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సంఘటనపై ధర్మారం ఇన్చార్జీ ట్రాన్స్ కో ఇంజనీర్ ప్రణయ్ ను వివరణ కోరగా ధర్మారం సబ్ స్టేషన్ నుంచి నంది మేడారం వెళ్లే ఫీడర్ నుంచి ఎలాంటి ఎల్‌సీ తీసుకోలేదని వెల్లడించారు.

**ఎన్పీడీసీఎల్ అధికారులపై పోలీస్ స్టేషన్లో బీజేపీ నాయకుల ఫిర్యాదు**

నంది మేడారం గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతు పనులు చేస్తున్న సమయంలో విద్యుత్ షాక్ తగిలి అశోక్ గాయపడిన సంఘటనపై బొట్ల వనపర్తి బీజేపీ నాయకులు కొక్కుల బాలకృష్ణ, కర్రే లక్ష్మణ్, మాణిక్యం తదితరులు ధర్మారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# సింగరేణిలో కవిత బొగ్గుబాయి యాత్ర..

**రూ. 50 వేల కోట్ల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్**

**హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మైన్-1 వద్ద బొగ్గుబాయి కార్యక్రమాన్ని ప్రారంభించి సింగరేణి కార్మికులతో ముఖాముఖి చర్చించారు. టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతెలంగాణ రక్షణ సేన చేపట్టిన “బొగ్గుబాయి” కార్యక్రమంలో భాగంగా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మైన్-1సందర్శించి సింగరేణి కార్మికులతో ముఖాముఖి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, అనంతరం నిర్వహించిన గేటు మీటింగ్ లో రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంపై తీవ్ర విమర్శలు చేశారు.కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి ప్రాంతాలకు వచ్చి వినతిపత్రాలు ఇస్తూ కార్మికులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కవిత ఆరోపించారు. పాలసీలు రూపొందించి అమలు చేయాల్సిన పాలకులు విస్మరించారని విమర్శించారు. సింగరేణి కార్మికులకు హక్కుగా రావాల్సిన డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని కవిత అన్నారు. కొత్త బొగ్గు గనులు తీసుకొస్తే లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని, కానీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. అండర్ గ్రౌండ్ మైనింగ్ ను క్రమంగా మూసివేసి, ఓపెన్ కాస్టను పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.సింగరేణిని నిజంగా కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సంస్థకు బకాయి ఉన్న రూ.50 వేల కోట్లను వెంటనే చెల్లించాలని కవిత డిమాండ్ చేశారు. హైదరాబాద్, ఢిల్లీలో ఉండి సింగరేణికి కొత్త బొగ్గు బావులు తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆమె పేర్కొన్నారు. సింగరేణిలో నెలకు రెండుసార్లు జరగాల్సిన మెడికల్ బోర్డులను నిర్వహించేందుకు కూడా పోరాటం చేయాల్సి వస్తోందని అన్నారు.టీఆర్ఎస్ ఏర్పాటు తర్వాత సింగరేణిలో కవిత తొలి పర్యటన ఇదే. కాసిపేట నుంచి ప్రారంభమైన “బాయి బాట” కార్యక్రమం వారం రోజుల పాటు కొనసాగుతుందని, సింగరేణి 11 ఏరియాల్లో పర్యటించి కార్మికుల సమస్యలను వారిని అడిగి ప్రత్యక్షంగా తెలుసుకుంటామని చెప్పారు. సింగరేణి కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య, వైద్య సేవలు అందుబాటులో లేవని కవిత అన్నారు. కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించడమే తమ లక్ష్యమన్నారు.తెలంగాణ రక్షణ సేన పాంచజన్యం పేరిట 5 కీలక అంశాలతో ప్రజల ముందుకు వచ్చిందన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి ఇప్పటి వరకు సింగరేణి కార్మికులతో అనుబంధం కొనసాగుతోందని, ఎక్కడ ఉన్నా తెలంగాణ రక్షణ సేన “పాంచజన్యం” పేరిట ఐదు కీలక అంశాలతో ప్రజల ముందుకు వచ్చిందన్నారుతెలంగాణ ఉద్యమం నుంచి ఇప్పటి వరకు సింగరేణి కార్మికులతో అనుబంధం కొనసాగుతోందని, ఎక్కడ ఉన్నా వారి కోసం పోరాటం చేశానని కవిత గుర్తు చేశారు. కొత్త రాజకీయ శక్తిగా ఏర్పడిన టీఆర్ఎస్ పార్టీకి సింగరేణి కార్మికుల దీవెనలు, మద్దతు ఉండాలని కోరారు.



# కాంగ్రెస్ పార్టీ నంబర్ 1 డివిజన్ అధ్యక్షుడిగా రాజలింగం

**ఎమ్మెల్యేతో మర్యాదపూర్వక భేటీ**

**అధ్యక్షుడిగా నియామకం పట్ల అభినందించిన ఎమ్మెల్యే**



**నిజామాబాదు రూరల్ ( ప్రజా జ్యోతి )**జూన్ 15 నిజామాబాద్ నగర పాలక సంస్థ డివిజన్ నంబర్ 1 కాలూర్- ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియామకమైన ఐల రాజలింగం సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. తన పై నమ్మకంతో అధ్యక్షుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. తన పదవికి వన్నె తెచ్చేలా పనిచేస్తానని పేర్కొన్నారు.

కాగా రాజలింగం కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ నాయకులుగా విశేష సేవలందించారు. దీంతో ఆయన్ను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలో కష్టపడి పనిచేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ నంబర్ 1 కార్పొరేటర్ అగ్గు భోజన్న, నాయకులు నరేందర్ తదితరులు ఉన్నారు.

# రైతుల కోసం బీజేపీ పోరు బాట....




**ప్రజా జ్యోతిబోధన్,.జూన్. 15** బోధన్ పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయంలో సోమవారం రోజున ఉదయం సమావేశమైన బీజేపీ నాయకులు రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా చూడాలని, సాగునీటి సౌకర్యాలు మెరుగుపర్చడంతో పాటు పంట నష్టపోయిన వారికి తగిన పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి వడ్డీ మోహన్ రెడ్డి, ఇతర నాయకులు అడ్లూరి శ్రీనివాస్, , శ్రీధర్, సిర్ప సుదర్శన్, పసులోటి గోపికిషన్ తదితరులు మాట్లాడుతూ.. రైతుల అభ్యున్నతికి తమ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, అన్నదాతల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# బోధన్.పోలీస్ స్టేషన్ పక్కనే మట్కా దందా..



**ప్రజా జ్యోతి బోధన్. జూన్. 15**.. నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ఆకతాయిలా ఆగడాలు మితీ మించి పోతున్నాయి స్థానిక పోలీస్ స్టేషన్ రెండు వందల మీటర్ల దూరంలో ఉన్న పక్కనే ఒక ప్రైవేట్ పాఠశాల మెట్లు ఇప్పుడు మట్కా రాయులకు అడ్డగా మారాయి ప్రతిరోజు సాయంత్రం 6. గంటల. నుంచి రాత్రి 10 గంటల వరకు బహిరంగంగా మట్కా ఆడుతూ వీక్లీ మార్కెట్ కు కూరగాయలు కొనేందుకు వచ్చి బాటసారులను తీవ్రంగా వేధిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు పోలీసులుంటే ఏమాత్రం భయం లేకుండా. మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అన్నట్లుగా వ్యవహరిస్తున్న వీరి తీరుపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు అధికారులు తక్షణమే ఈ మట్కా అడ్డా ను కఠిన చర్యలు తీసుకోకపోతే చట్టంపట్ల పోలీసుల పట్ల సమాజంలో ఉన్న నమ్మకం భయం లేకపోవడం వల్ల మేధావులు అభిప్రాయపడుతున్నారు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# సుదర్శన్ రెడ్డిని కలిసిన నిజామాబాద్ రెడ్డికా నాయకులు...



**ప్రజా జ్యోతి బోధన్. జూన్ 15**..రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 10 ద్వారా 'రెడ్డికా' కులానికి అధికారికంగా డీఎన్టీ (ఐచీ) గుర్తింపు దక్కడం పట్ల నిజామాబాద్ జిల్లా రెడ్డికా సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాల కలను సాకారం చేస్తూ, తమ కుల అస్తిత్వాన్ని నిలబెట్టిన ప్రభుత్వానికి ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డికా సంఘం నాయకులు గుమ్ముల అశోక్ రెడ్డి (బోధన్), పాద్దే రాజు (రెంజల్), కొట్టాల ప్రవీణ్ కుమార్ (నవీపేట్), సూర అబ్బారెడ్డి (మోస్ర), పిట్ల సాయన్న (జానకంపేట్), పట్నం రవి (బోధన్), పంతులు అరుణ్ (నిజామాబాద్), ఎర్గం ప్రకాష్ (నిజామాబాద్) తదితరులు పాల్గొన్నారు.



# మూలాలను మరిచిపోను

పబ్బుల్లో, నైట్ పార్టీల్లో ఎంజాయ్ చేయడానికి ఎక్కువగా ఆసక్తి చూపే సెలబ్రిటీలు చాలామంది ఉన్నారు. కానీ మంగళూరు భామ శ్రీనిధి శెట్టి అలాంటి వాటికి పూర్తి వ్యతిరేకం. క్లబ్‌లు, పబ్‌ల కన్నా, దేవాలయాల సందర్శనలోనే ఎక్కువ ఆనందం ఉంటుందని, ఖాళీ టైమ్‌లో ఈషా ఫౌండేషన్‌కి వెళ్లి మెడిటేషన్ చేయడంలో ఉన్నంత ఆనందం మరెక్కడా దొరకదని శ్రీనిధి అంటున్నది. ఇంకా ఆమె మాట్లాడుతూ 'నా తల్లిదండ్రులు క్రమశిక్షణతో నన్ను పెంచారు. బాగా చదివించారు. యాక్సెంచర్ వంటి పెద్ద కంపెనీలో ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నన్ను మోడలింగ్ సినిమాలవైపు తీసుకొచ్చింది. నేను ఈ రోజు ఎంతటి స్టార్‌ని అయినా కావచ్చు. కానీ మూలాలను మాత్రం మరిచిపోను. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సంస్కారాన్ని వదులు కోను' అంటూ చెప్పుకొచ్చింది శ్రీనిధి శెట్టి.



# కన్నీళ్లు పెట్టించే కథ

విజయ్ ఆంటోని, స్వాసిక జంటగా నటిస్తున్న చిత్రం 'వంద దేవుళ్లు'. రైతు నేపథ్య కథాంశమిది. శశి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రామాంజనేయులు జవ్వాజి నిర్మించారు. ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు నిహారిక కొణిదెల, త్రినాథరావు నక్కిన ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. 'బిచ్చగాడు' సినిమాతో దర్శకుడు శశి తనకు కొత్త జీవితాన్నిచ్చాడని, ఆ సినిమా తరహాలోనే 'వందదేవుళ్లు' భావోద్వేగభరితంగా సాగుతుందని, ఈ కథ విని కన్నీళ్లను ఆపుకోలేకపోయానని విజయ్ ఆంటోని అన్నారు. 'బిచ్చగాడు' కంటే గొప్పగా చిత్రాన్ని తీశారని నిహారిక కొణిదెల ప్రశంసించింది. "తల్లీకొడుకుల కథ ఇది. 'బిచ్చగాడు' కథకు పూర్తి భిన్నంగా ఉంటుంది. హృదయాన్ని కదిలించే భావోద్వేగాలుంటాయి. ప్రతీ ఒక్కరికి కనెక్ట్ అవుతుంది' అని దర్శకుడు శశి తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: బాలాజీ శ్రీరామ్, నిర్మాత: రామాంజనేయులు జవ్వాజి, దర్శకత్వం: శశి.

# రవితేజ పాంచ్ పటాకా

హిట్లు, ఫ్లాపుల గురించి పట్టించుకోకుండా వరుసపెట్టి సినిమాలు చేసుకుంటూ వెళ్తుంటారు అగ్ర హీరో రవితేజ. ఈ క్రమంలోనే 'ధమాకా' లాంటి భారీ విజయాలు ఆయన ఖాతాలో పడుతుంటాయి. నిజానికి 'ధమాకా' తర్వాత ఆయనకు సరైన విజయం లేదు. అయినా ఆయన డైరీ మాత్రం ఎప్పుడూ ఫుల్‌గానే ఉంటుంది. ప్రస్తుతం 'ఇరుముడి' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. తండ్రీ,కూతుళ్ల అనుబంధమే ప్రధాన ఇతివృత్తంగా రూపొందుతున్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకుడు. త్వరలోనే సినిమా విడుదల కానున్నది. దీని తర్వాత దిల్ రాజు సంస్థలో ఓ సినిమా చేయబోతున్నారు రవితేజ. ఓ కొత్త దర్శకుడు ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయం కానున్నాడట. ఇక దర్శకుడు వివేక్ ఆత్రేయ కూడా లైన్లోనే ఉన్నాడు. వీరిద్దరి కాంబినేషన్లో కూడా సినిమా ఉంటుందని తెలుస్తున్నది. ఇక రవితేజ కోసం తమిళ దర్శకుడు హరి ఓ కథ సిద్ధం చేశారట. మాస్ అంశాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుందని టాక్ వినిపిస్తున్నది. దర్శకుడు మారుతీ సైతం ఇటీవలే రవితేజకు ఓ కథ వినిపించారట. మొత్తానికి రవితేజ లైనప్ మాత్రం చాలా స్ట్రాంగ్‌గానే ఉంది. అయితే.. వీటికి చెందిన అధికారిక ప్రకటనలు మాత్రం రావాల్సివుంది.



# 12 ఏండ్ల తర్వాత..

ప్రస్తుతం సినిమాలకంటే రాజకీయపరమైన కారణాలతోనే అగ్ర కథానాయిక త్రిష వార్తల్లో నిలుస్తున్నది. తమిళనాడు సీఎం విజయ్ సన్నిహితురాలిగా చలామణి అవుతూ అక్కడి రాజకీయ వర్గాల్లో కూడా ప్రత్యేకతను చాటుకుంటున్నది. ఇదిలావుండగా త్రిష నటించిన ఓ తమిళ సినిమా 12 ఏండ్ల తర్వాత విడుదలకు సిద్ధమవుతుండటం విశేషం. వివరాల్లోకి వెళితే.. అరవింద్‌స్వామితో త్రిష నటించిన 'శతురంగ వట్టై-2' 2014లో చిత్రీకరణ పూర్తిచేసుకుంది. అయితే ఆర్థిక సమస్యల కారణంగా సినిమా విడుదలకు నోచుకోలేదు. ఈ క్రైమ్ థ్రిల్లర్ మూవీకి ఆర్‌వీ నిర్మల్‌కుమార్ దర్శకుడు. హెచ్ వినోద్ కథనందించారు. త్రిష దక్షిణాదిలో అగ్ర కథానాయికగా దూసుపోతున్న రోజుల్లో చేసిన సినిమా కావడంతో ఇప్పటికీ ఆమె అభిమానులు రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. ప్రస్తుతం తమిళనాట త్రిషకు ఉన్న ఫాలోయింగ్ దృష్ట్యా కమర్షియల్‌గా వర్కవుట్ అవుతుందని నిర్మాతలు ధీమాతో ఉన్నారట. త్వరలో ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తారని సమాచారం.





# మీ అభిమానం వెలకట్టలేనిది

'మూడేళ్లయింది నేను సినిమాలు చేసి. అయినా మీ నుంచి అదే ప్రేమ. వెలకట్టలేని అభిమానం ఇది. సినిమా చాలా బాగా వచ్చింది. నిర్మాతకు ఎంత స్టైస్ ఉంటుందో ఈ సినిమా ద్వారా తెలిసింది. నిద్రను కూడా దూరం చేసుకొని అంతా ఈ సినిమాకు పనిచేశారు. వారివల్లే ఈ పాత్రను సమర్ధవంతంగా పోషించగలిగాను. టెక్నికల్‌గా అన్ని విధాలా సినిమా బావుంటుంది. ఇందులో అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయి. పాటలు బావుంటాయి. కచ్చితంగా ఈ బంగారం అందరికీ నచ్చుతుంది' అని అగ్ర నటి సమంత అన్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి నిర్మించిన యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'మా ఇంటి బంగారం'. నందినీరెడ్డి దర్శకత్వం వహించిన ఈచిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సమంత మాట్లాడారు. డైరెక్టర్ నందినీరెడ్డి మాట్లాడుతూ 'నా లైఫ్‌లో ఇంతకష్టపడ్డ సినిమా లేదు. టీమ్ వల్లే ఇంత త్వరగా సినిమా చేయగలిగాను. ఈ నెల 19న థియేటర్లలో సమంత విశ్వరూపం చూస్తారు' అని నమ్మకంగా చెప్పారు. ఇంకా సంగీత విద్వాంసురాలు శోభారాజ్, డి.సురేశ్‌బాబు, రాజ్ నిడుమోరు, డీకే, దేవకట్టా, స్వప్నదత్, వై.రవిశంకర్, శ్రీముఖి, చిన్మయి, రాహుల్ రవీంద్రన్, శ్రీలక్ష్మిలతోపాటు చిత్రబృందమంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967